భర్త క్రూరత్వానికి శిక్ష విధించిన ఆమె తెలుసుకున్న అసలు నిజం?

# నేనేం చేయనూ!?

అర్చనా చౌహాన్ కథ

మెల్లిగా, తెల్లగా తెలతెలవారుతోంది.

లేలేత సూర్యకిరణాలు కొబ్బరి ఆకులతో దాగుడుమూతలు ఆడుతున్నాయి.

పక్షుల కిలకిలారావాలు, వాకిళ్ళు ఊడుస్తూ కళ్ళాపు చల్లుతున్న శబ్దాలు కలగాపులగంగా వినిపిస్తున్నాయి.

వాతావరణం ఆహ్లాదకరంగా వుంది. ఎటుచూసినా ఓ క్రొత్త రోజు మొదలవుతోన్న సందడి. ఒకలాంటి ఫ్రెష్‌నెస్! తేటదనం! కొత్తదనం! సాధారణంగా నాకు ఇలాంటి వేసవి ఉదయాలను మా బాల్కనీలో నిలబడి ఆస్వాదించడం చాలా ఇష్టం.

కాని,

ఇవాళ ఇవేవీ నా మనసును ఉల్లాసపరచలేకపోతున్నాయి.


నేను ఎప్పటిలానే బాల్కనీలో నిలబడి వున్నాను. కానీ ఉదయం నా మనసు అల్లకల్లోలంగా వుంది. నిన్న ఈ సమయానికి నేను ఇక్కడ, ఇదే బాల్కనీలో ఎంత సంతోషంగా వున్నానో నేడు అంత విషాదంగా వున్నాను.

అంతెందుకూ... నిన్న సాయంత్రంవరకూ నా ప్రపంచమంతా రంగుల మయంగా, నా భవిష్యత్తు కలలతో నిండి, నా జీవితం మనోహరంగా, రమణీయంగా వుండింది.

ఒక్కరాత్రి! ఒకే ఒక్క రాత్రిలో ఎంత తేడా!

నా ప్రపంచమంతా తలకిందులు కావడానికీ, నా కలలు కల్లలు కావడానికీ, రంగురంగుల జీవితం ఎడారిలా బోసిపోవడానికీ, ఒక్కరాత్రి సరిపోయింది.

నా వళ్లంతా రగిలిపోతున్నట్టుగా, మనస



ంతా చికాకుతో చింపిరవుతున్నట్టుగా, మెదడులోని నరాలు చిట్లిపోతున్నట్టుగా, ఏదోగా వుంది! అది ఆవేశమో మరి అవమానమో, మరి ఆవేదనో... ఏదైతేనేం నన్ను చీల్చేస్తోంది.

ఏం చెయ్యాలో తెలియని నిస్సహాయత! అయినా ఏదైనా చేసెయ్యాలన్న తపన.

నన్ను నేను మసిచేసుకోనా లేక లోకాన్నే

తగలబెట్టనా... అర్థంకాని డైలమా!

ఎవరినైనా చంపెయ్యాలన్నంత కసి!

ఇలాంటి ఆలోచనలు వచ్చే స్థితికి దిగజార్చగల విషాదం ఒక మనిషికి సాధ్యమా అనిపించేది నిన్నటివరకూ!

అసలు జీవించాలి అని కోరిక కలగడానికి సరిపడా ఆనందం నిజంగా సాధ్యమా అనిపిస్తోందిప్పుడు.

జీవితంలో బాధలుండనిది ఎవరికీ...

కానీ ఒక్కసారిగా అంతులేని ఆనందాన్నిచ్చి వెనువెంటనే అంతులేని దుఃఖాన్నివ్వడం న్యాయమేనా...

దుఃఖం తర్వాత సుఖాన్ని భరించడం సులభంకాని సుఖం తర్వాత దుఃఖాన్ని భరించడం చాలా కష్టం.

ప్రస్తుతం నేనలాంటి దుఃఖాన్నే భరించడానికి విశ్వప్రయత్నం చేస్తూ ఉన్నాను. అదేమిటో మరి నాకు ఏడుపు కూడా రావట్లేదు.

మనసులో మాత్రం కరువుదీరా ఏడవాలనుంది.

కసికొద్దీ నా తలను బాదుకోవాలనుంది.

గట్టిగా, గొంతు చించుకుని, హిస్టిరికల్‌గా అరవాలనుంది. అయినా నేను ఏమీ చేయట్లేదు.

పైకి చాలా కామ్‌గా బాల్కనీ గోడకి చేతులాన్చి, నిశ్చలంగా నిల్చుని వున్నాను! ఆలోచిస్తున్నాను.

నా మదిలో పదేపదే కావ్య చెప్పిందే తిరుగుతోంది.

తను నాకా విషయం చెప్పకుండా వుంటే బాగుండేది. పోనీ నేనైనా ఆమెని బలవంత పెట్టకుండా వుంటే బాగుండేది. కనీసం నేను కావ్యని నమ్మకుండా వునా బాగుండేది.

కాని ఏం చేస్తాం...

నిజం నిప్పులాంటిదంటారు. నాకు నిప్పులమీద నడవాలని మోజు పుట్టి కావ్యని బలవంతపెట్టాను. ఆమె చెప్పింది విన్నాను. నమ్మాను. ఇప్పుడు బాధపడ్తున్నాను. ఏం లాభం... గతం నాకు గుర్తు రాట్లేదు.

భవిష్యత్తు స్ఫురించడంలేదు.

వర్తమానంలో తక్షణ కర్తవ్యం అర్థంకావడంలేదు.

నేనేం చేయను! వెనుకేదో శబ్దమైతే తిరిగి చూశాను. కావ్య కాఫీ కప్పులతో నిలబడి వుంది.

నిద్రలేమివల్లనో మరి రాత్రంతా ఏడ్చినందువల్లనో ఆమె కళ్లు ఎర్రబారి ఉబ్బిపోయి వున్నాయి.

మౌనంగా కాఫీ అందుకుని సిప్ చేస్తున్నాను. రెండు క్షణాల తర్వాత కావ్య మెల్లగా అడిగింది.

''అక్కా నీ నిర్ణయం ఏంటి'' అని.

నేను ఉలిక్కిపడ్డాను. కావ్య నన్నే చూస్తోంది.

''నా నిర్ణయంలో మార్పులేదు.'' జాగ్రత్తగా అక్షరాలు కూడబెట్టుకుని చెప్తున్నట్లు చెప్పాను.

''అంటే'' కావ్య సందేహంగా అడిగింది.

''అంటే నా పెళ్లి అనుకున్న ప్రకారంగానే జరుగుతుంది'' అన్నాను.

కావ్య కళ్లు ఆశ్చర్యంతో విచ్చుకున్నాయి. ఊహించని సమాధానం అనుకుంటా.

"అక్కా! నువ్వు నన్ను నమ్మట్లేదా" బేలగా అడిగింది. ఆ క్షణంలో ఆమె మొహం ఎర్రగా కందిపోయింది.

నేను ఆమెకేసి సూటిగా చూశాను.

"అలా కూర్చో' అన్నాను. తను అక్కడే వున్న కేన్ చెయిర్‌లో కూర్చుంది. నేనూ కూర్చున్నాను.

"చూడు కావ్యా! ఇక్కడ నేను నిన్ను నమ్మానా లేదా అన్నదికాదు సమస్య. ఇప్పుడు ఇంత దూరం వచ్చాక నేను ఈ పెళ్లిని ఎలా ఆపుచేయమా అన్నది సమస్య. పెళ్లాపాలంటే అమ్మ వాళ్లకి సంగతి చెప్పాలి. అది నీకిష్టమేనా"

"ఊహు! అమ్మవాళ్లు తట్టుకోలేరు" కావ్య తల అడ్డంగా ఊపింది.

"పోనీ నేను పెళ్లిమానుకుంటాను. నువ్వుచేసుకుంటావా" నాకు అప్పుడే ఆ ఆలోచన తట్టింది. ఆత్రుతగా అడిగాను.

కావ్య చివ్వున తలెత్తింది. ఆమె కళ్లలో అవమానంతో కూడిన మెరుపు. అసలే కంది ఉన్నమొహం మరింత ఎర్రబారి వుంది.

"అదెలా సాధ్యం?" అంది.

అవును. ఎలా సాధ్యం? నాకు పిచ్చిపట్టినట్టుంది.

"మరేం చెయ్యమంటావు?" నాకు చిర్రెత్తుకొచ్చింది.

ఇంతలో "కావ్యా!" అని అమ్మ పిలుపు వినిపించింది.

కావ్య లేచి "అక్కా! ఈ విషయం ఎవరితోనూ ప్రస్తావించకు ప్లీజ్! నా ఈ అవమానాన్ని నేను మర్చిపోదలచుకున్నాను" అంది.

నేను ఆశ్చర్యంగా ఏదో అనేంతలో అమ్మ మళ్లీ "కావ్యా" అంటూ కేక పెట్టింది.

కావ్య నావైపోక భావపూరితమైన చూపు విసిరి "విభూ బావతోకూడా " అనేసి

## బాకీ డబ్బులు

"ఏయ్ మర్యాదగా నా బాకీ ఇస్తావా లేదా? లేక కాలు చెయ్యి విరగ్గొట్టమంటావా?"

"అంత పని చేయడమెందుకండీ... కాళ్లు చేతులు విరగ్గొట్టాక తిరిగి నన్ను హాస్పిటల్‌లో జాయిన్ చేయాల్సింది మీరేగా... ఎలా కాదన్నా డాక్టర్ ఫీజులకీ, మందులకీ వెయ్యిదాకా ఖర్చవుతుంది. ఆ డబ్బులేవో ఇప్పుడే ఇచ్చేస్తే ఎంచక్కా నీ బాకీని తీర్చేద్దునుగదా?"

— ప్రియా సరస్వతి



వెళ్లిపోయింది.

నేను లేచి మళ్లీ బాల్కనీ గోడమీద చేతులాన్చి నిలబడ్డాను.

కావ్య అన్న పేరు నా చెవుల్లో మార్మోగుతోంది.

"విభూ బావ!"

పూర్తిపేరు వైభవ్! ప్రియూనా నా మేనత్త కొడుకు. నా కాబోయే భర్త.

చిన్నప్పట్నించి నా బెస్ట్ ఫ్రెండ్!

వయసొచ్చాక "నవ్యా! యు ఆర్ మై లైఫ్" అన్న నా బాయ్ ఫ్రెండ్. సెలవులు దొరికితే చాలు మా ఊరు వచ్చేసి రోజుల తరబడి గడిపేసేవాడు.

నాన్నెప్పుడూ తనకి కొడుకుల్లేరని బాధ పడ్లేదు.

"నాకు కొడుకైనా, అల్లుడైనా విభూయే" అని అందరితో గర్వంగా చెప్పుకునేవారు.

అసలు విభు ఈ కాలంలో పుట్టాల్సినవాడుకాదు. అంతంత చదువులు చదివినా వాడికెంత అణకువ. నవ్యా నువ్వు అదృష్టవంతురాలివే" అని అమ్మ ఎప్పుడూ ఒకటే పొగడ్త.

నేనుమాత్రం? నాకింతటి అందమైన, గుణవంతుడైన బావ వున్నాడని మురిసిపోలేదూ?

ఆరడుగుల ఎత్తుండీ, ఉంగరాల జుట్టుతో, పసిమిఛాయతో, కండరాలు తిరిగిన శరీరంతో సినిమా హీరోలా వుంటాడు వైభవ్. సూపర్ ఫాస్ట్, సూపర్ ఇంటెలిజెంట్ కంప్యూటర్ ఇంజనీర్! ఛామనఛాయ రంగుతో, ఒక మోస్తరుగా పీదాసీదాగా వుండే నన్ను పెళ్లి చేసుకుంటానని అతను ఒప్పుకోవడం, నాకోసం కాలేజీకి రావడం చూసి నా ఫ్రెండ్స్ ఆశ్చర్యపోయేవారు.

మా ఇంట్లో నేను నాన్న పోలికలతోనూ, కావ్య అమ్మ పోలికల్తోనూ పుట్టాము. నేను నాన్నలానే సన్నగా, నా మాటల్లో చెప్పాలంటే పీలగా, రివటలా వుంటాను. నాజూగ్గా వుంటానట. ఏమో! నాకన్పించదు.

మా కావ్యను చూడండి. తెల్లగా, బొద్దుగా, ముద్దుగా వుంటుంది. నాకంటే నాలుగేళ్లు చిన్నదైనా అలా అనిపించదు. చక్కని ముఖవర్చస్సు, నల్లటి ఉంగరాల జుట్టు. అందమైన పెద్ద పెద్ద కళ్లుండి అందంగా వుంటుంది. నా ఇరవై ఒకటేళ్ల జీవితంలో నేను కావ్యలాంటి అందగత్తెని చూడ్లేదు. మమ్మల్ని అక్కచెల్లెళ్లంటే ఎవరూ నమ్మరు. చిన్నప్పటినుంచీ ఈ పోలికల తో. విసిగిపోయాను.

అందుకేనేమో నాలో ఇన్ఫీరియారిటీ కాంప్లెక్స్ పెరగనీయకుండా అప్రయత్నంగానే నాకు తెలియకుండానే నేను నల్లనాలిన ఆత్మవిశ్వాసం, అంతులేని స్వాభిమానం పెంపొందించుకున్నాను.

నా ఈ గుణమే విభూ బావకు చాలా ఇష్టం.

"నవ్యా! బాహ్య సౌందర్యం ముఖ్యంకాదు. బ్యూటీ ఈజ్ జస్ట్ స్కిన్ డీప్. మనిషి మనసు, స్వభావం అందంగా వుండాలి. నీ అందమైనస్వభావం, ఆకర్షణీయమైన వ్యక్తిత్వం నాకు చాలా ఇష్టం. నా దృష్టిలో నీ అంత అందమైన అమ్మాయి లేదు" అనేవాడు ఎప్పుడూ.

నేను పిచ్చిదానిలా అతని మాటలు

నమ్మాను. కాని అతని అందమైన మాటల వెనుక విషం దాగుందని నాకేం తెల్సు? అమాయకమైన ఆ మొహం వెనుక రాక్షసుడు దాగి వున్నాడని నాకేం తెల్సు?

వారం కిందట అమ్మమ్మ ఆరోగ్యం ఉన్నట్టుండి పాడవడంతో అంతా కంగారుపడిపోయారు. మనవడి పెళ్లి చూసి ఆ తర్వాత తను పోయినా ఫర్లేదు అని ఆవిడ పట్టుబట్టడంతో సడన్‌గా ముహూర్తాలు పెట్టేశారు. నాకూ విభూ బావకి మరో రెండు రోజుల్లో పెళ్లి. కాలేజీ తరఫున నార్త్ ఇండియా టూర్‌కి వెళ్లిన కావ్యకీ విషయం విన్న టూర్‌నుంచి తిరిగొచ్చేదాకా తెలీదు. పెళ్లిమాట వినగానే ఆమె మొహం మ్లానమయింది. ఇంట్లో అంతా సందడిగా తిరుగుతుంటే తను మాత్రం మౌనంగా కూర్చుండిపోయింది. ఆమె ఏదో షాక్‌లో పోయినట్టనిపించింది. ఆ రియాక్షన్ని నేను మాత్రమే పసిగట్టాను.

విన్న రాత్రి ఎక్కడివాళ్లక్కడ సర్దుకున్నాక అమ్మ నన్ను పిలిచి మెల్లగా "కావ్యనేమయినా అన్నావా?" అనడిగింది.

"లేదు. ఎందుకు?"

"అహా! అది వచ్చినప్పట్నుంచి అదోలా వుంటేనూ!" అంది అమ్మ.

అయితే అమ్మకూడా గమనించిందన్న మాట. నాక్కూడా సంగతేంటో తెల్సుకోవాలన్పించింది.

నేను పైకి వచ్చి చూస్తే కావ్య గదిలో లేదు. బాల్కనీలో ఒంటరిగా చీకటిలో కూర్చుని వుంది.

ఆమెకి కనీసం నేను వచ్చానన్న ధ్యాసకూడా లేదు. అంత గాఢంగా ఆలోచిస్తోంది. నాకర్థంకాలేదు.

"కావ్యా! ఇక్కడేం చేస్తున్నావే?" అనడిగాను.

"ఆ!" తను ఉలికిపాటుతో ఎగిరిపడింది.

ఆమెవాలకం చూసి నేను నిజంగా

## పాకెట్ టైప్‌రైటర్



"జేబులో యిమిడే టైప్‌రైటర్‌ను హాలీవుడ్ సినిమా రచయిత 'కైవెండ్ ఫీల్డ్' కనుగొన్నాడు మన భావాలను ఒక బటన్ నొక్కడంద్వారా టైపు చేసుకోవచ్చు. 'జాలూ' చిత్రానికి ఈ రచయిత స్క్రిప్ట్‌ను టైపుచేసుకున్నాడు. ఇందులో 5 బటన్స్ వుంటాయి. రోమన్ అక్షరాలు, అంకెలుకూడా ఈ టైప్‌రైటర్‌లో వున్నాయి.

— శ్రీశారద

కంగారుపడ్డాను. లోపలికి రమ్మంటే మెల్లిగా లేచి వచ్చి విస్పష్టంగా బెడ్‌మీద వాలిపోయింది. ఆమె మొహం చూసి నేనింకా ఆశ్చర్యపోయాను. ఇంతగా మొహం వేలాడేసి దేనిగురించి బాధపడుతుందో?

కొంపతీసి ప్రేమలో పడిందంటే నాకు నవ్వొచ్చింది. టీనేజీకథా! ఏ ఆకర్షణనో ప్రేమ అనుకుని గోరంతలు కొండంతలు చేసుకుని ఆలోచిస్తుందేమో! అదే అడిగాను. తను నావైపు ఒక షార్ట్ ఎక్స్‌ప్రెషన్‌లెస్ చూపు చూస్తోందేకానీ ఏమీ మాట్లాడ్డంలేదు.

ఆమె అలా వింతగా ఎందుకు ప్రవర్తిస్తుందో తెల్సుకోవాలని నాకూ పట్టు పెరిగింది. బలవంత పెట్టాను. నామీద ఒట్టన్నాను.

చివరికి విషయమేంటో చెప్పక్కర్లేదు రాసి చూపించమన్నాను. కాసేపు సందేహించి ఆ తరువాత ఏమనుకుందో లేచి పేపరూ పెన్నూ అందుకుంది. నేను ఆమెనే చూస్తూ కూర్చున్నాను. వణికే చేతుల్తో పేపరు మీద ఏదో గబగబా గీకి, పేపరు మడిచి నాకిచ్చింది.

నేను విప్పబోతుంటే "వద్దొద్దు! బాత్రూంలోకి పోయి చూడు" అంది.

అబ్బో! అంత రహస్యమా?" అనుకున్నాన్నేను.

బాత్రూంలోకి వెళ్తాంటే అదేదో సస్పెన్స్‌మూవీ క్లైమాక్స్ చూడబోతున్న ఫీలింగ్ వచ్చింది. బాత్రూం తలుపు దగ్గర వేసి క్యూరియస్‌గా పేపరు తీసి చదివాను.

అందులో ఒకే ఒక్క వాక్యం రాసివుంది. అది చదివి నాకు ఒక్క క్షణం ఏమీ అర్థంకాలేదు.

మళ్లీ చదివాను.

మళ్లీ మళ్లీ చదివాను. ఆ చిన్న పేపరు ముక్కమీ రాసివున్నమాటల అర్థం, నా మెదడు రిసీవ్ చేసుకుంటున్న సారాంశం ఒక్కటేనా అన్పించింది.

"విభూ బావ రేప్డ్‌మీ!" కావ్య చాలా క్లుప్తంగా రాసింది.

ఎంత సింపుల్‌గా, ఎంత ఈజీగా ఆ వాక్యం రాసింది? నా కలల మేడలు, నా ఆశల సౌధాలూ ఆ ఒక్క వాక్యం బరువుమోయలేక కుప్పకూలిపోయాయి.

నేనలాగే బాత్రూం గోడవానుకుని కూర్చుండిపోయాను. ఆ క్షణంలో అది బాత్రూం అనిగానీ, నేలంతా తడిగా వుందనిగానీ నాకు తట్టలేదు.

ఇది ఎలా సాధ్యం? నన్ను ప్రాణానికి ప్రాణంగా ప్రేమిస్తున్నానని ప్రమాణాలు చేసిన మనిషి,

నేను లేకుండా బతకలేనన్న మనిషి,

నేను నా జీవితాన్ని పంచుకోబోతున్న మనిషి,

అన్నింటిని మించి చిన్నప్పటినుంచీ నేను దేవుడు అన్నంతగా నమ్మిన మనిషి...

ఇలా ఎలా చెయ్యగలడు?

ఇప్పుడు రెండు రోజుల్లో నేను పెళ్లిచేసుకోబోతున్న వ్యక్తి నా చెల్లెల్ని రేప్ చేశాడంటే ఎలా?

ఎలా? ఎలా? ఎలా?

అన్నీ ప్రశ్నలే.

తను జోక్ చేస్తుందేమో!

ఈ ఆలోచనలతో నన్ను నేను కాస్త మభ్యపెట్టుకున్నాను. ఊరట పొందాను. శక్తి

తెచ్చుకున్నాను.

మెల్లిగా లేచాను. అద్దంలో నా మొహం చూస్తే నాకే భయం వేసింది. నాకు తెలీకుండానే కన్నీళ్లు కారీ కారీ చారలు కట్టాయి. మొహం కడుక్కుని ఓసారి గట్టిగా ఊపిరి పీల్చుకుని బైటకి వచ్చాను.

కావ్య మొహం కప్పుకుని ఏడుస్తోంది. ఆమెనలా చూసేసరికి నాలో మళ్లీ అలజడి మొదలైంది.

ఆ అలజడిని నొక్కివేస్తూ వెళ్లి ఆమె భుజమ్మీద చేయివేశాను. కావ్య గబుక్కున నా నడుం చుట్టూ చేతులు వేసి నా పొట్టలో మొహం దాచుకుంది. వెక్కిళ్లతో ఆమె భుజాలు ఎగిరిపడుతున్నాయి. నాక్కూడా ఏడుపొచ్చింది. కంట్రోల్ చేసుకున్నాను. తన తలను బలవంతంగా ఎత్తాను.

"ఛీ! ఏడ్వకు! అసలేం జరిగిందో, ఎప్పుడు జరిగిందో పూర్తిగా చెప్పు ప్లీజ్" అర్థించాను.

తన ఏడుపు ఆగడానికి చాలా సేపు పట్టింది. నేను రకరకాలుగా బుజ్జగించాక మొత్తంమీద విషయం చెప్పింది. తను చెప్పడానికి ధైర్యమెలా తెచ్చుకుందో నాకు వినడానికి ధైర్యమెలా సరిపోయిందో ఆ భగవంతుడికే తెలియాలి.


రెండేళ్ల క్రితం తను వైభవ్ వాళ్ళూరికి సెలవులకని వెళ్లింది. నా ఎగ్జామ్స్ వున్నందు వల్ల నే వెళ్లడం కుదర్లేదు. అక్కడ ఓసారి ఇంట్లో ఎవరూ లేనిది చూసి బావ తనని రేప్ చేశాడుట.

"అసలు రేప్ అంటే తెల్సా నీకు?" అంతకంటె విపులంగా ఎలా అడగాలో తెలీలేదు నాకు.

కావ్య ఒక అర్థపూరితమైన స్మైల్ ఇచ్చింది.

"నేను చిన్న పిల్లనుకాదక్కా!" అంది.

"మరీ విషయం ఇంట్లో ఎందుకు చెప్పలేదు?" పైకి బింకంగా వున్నా నేనసలు స్థిమితంగా వుండలేకపోతున్నాను.



"కనీసం అమ్మతో లేదా వాతోనైనా చెప్పి వుండవచ్చుకదా?"

కావ్య మాట్లాడ్లేదు.

"ఎందుకు చెప్పలేదు?" మళ్లీ రెట్టించి ప్రశ్నించాను.

"చెప్తే అంతా నన్ను అసహ్యించుకుంటారని బెదిరించాడు. అయినా చెప్దామనుకున్నాను. కానీ ధైర్యం చాల్లేదు. ఆ అవమానాన్ని భరించడం చాలా కష్టమయింది. ఇంత త్వరగా మీ పెళ్లి నిశ్చయిస్తారనీ, నాకేం తెల్సు? వాడి రాక్షసత్వం నీముందు వుంచాలని ఎప్పట్నుంచో ధైర్యాన్ని కూడబెట్టుకుంటూ వున్నాను. చివరికి పరిస్థితి ఇంతదాకా వచ్చింది" కావ్య బాధగా చెప్పింది.

రాత్రంతా మేమలాగే కూర్చున్నాము. ఇప్పుడేం చెయ్యాలా అని తర్జనభర్జనపడ్డాము ఒకరినొకరం ఓదార్చుకున్నాము.

ఇదిగో చివరికిలా అన్నీ కోల్పోయిన విరాగిలా నిలబడి వున్నాను.

రెండేళ్ల క్రితం!

అంటే కావ్యకి పట్టుమని పదిహేనేళ్లు కూడా వుండదు.

అంత చిన్నపిల్లమీద అత్యాచారం చేయడానికి వాడికి మనసు ఎలా ఒప్పింది? అయినా పసికందులమీద అత్యాచారం అని రోజూ పేపర్లలో చదవట్లా?

కానీ ఇలాంటిది మా ఇంట్లోనే అదీ రెండేళ్లవరకూ నాకు తెలీలేదంటే మైగాడ్!

అసలిలాంటి వాళ్లని నడిరోడ్డుమీద షూట్ చెయ్యాలి. పేపర్లలో ఇలాంటి వార్తలు చదివినప్పుడు ఇలాంటి రాక్షసుల రాక్షసత్వం వాళ్ల మొహాల్మీద ప్రతిబింబిస్తుందనుకున్నాను.

కాని ఇంత అమాయకంగా, ఇంత చక్కని సంస్కారంకూడా కలిగివుంటారని ఇప్పుడే తెలిసింది.

బాస్టర్డ్!

తెల్సి తెల్సి ఇలాంటి వెధవని ఎలా పెళ్లిచేసుకోనూ?

"అమ్మమ్మ అనారోగ్యాన్ని, అమ్మానాన్నల పరువునూ నిర్లక్ష్యంచేసి ఈ పెళ్లినెలా మానుకోనూ?

నేనేం చేయనూ?!

రెండు రోజులు గడిచిపోయాయి. ఆ రెండు రోజులు ఎలా గడిపానో నాకే తెలీదు.

క్షణం క్షణం ఛస్తూ బతికాను. ప్రతిక్షణం బతుకుతూ చచ్చాను.

రెండు రోజులూ రెండు వందల యుగాలుగా గడిపాను. తీరా ఈ రోజు అంటే నా పెళ్లిరోజు కాదు. కాదు నా చావురోజు వచ్చేసరికి అప్పుడే వచ్చేసిందా అన్పించింది. ఈ రెండురోజులూ కావ్యని తప్పించుకునే తిరిగాను.

పచ్చని తోరణాలూ, పూలపందిళ్లూ, ముగ్గుల వాకిళ్లూ, బాజాలు భజంత్రీలూ... ఇవన్నీ చూస్తుంటే నాకేదోగా వుంది. ఆ బ్లాక్‌నెస్‌ని ఎలా వర్ణించాలో తెలీట్లేదు.

బలిపశువులా నన్ను పెళ్లికూతుర్ని చేస్తోంటే నిర్లిప్తంగా కూర్చుండిపోయాను.

వైభవ్ చాలా వైభవంగా పందిట్లో కూర్చుని వున్నాడు.

అతన్ని చూసేసరికి నాకు కడుపులో తిప్పినట్లయింది. లేచి పారిపోవాలని చెప్తున్న

మనసును సంభాళించుకున్నాను. ఉరితాడు లాంటి పసుపుతాడుని నోరు మెదపకుండా కట్టించుకున్నాను. తలంబ్రాలలో నా కసినం తా కలబోసి పోశాను.

మా సేవాళ్ళకి నేను చాలా ఉత్సాహంగా కన్పించి వుండవచ్చు! మొత్తానికి పెళ్లి తతంగం ముగిసింది.

సాయంత్రం వేళ నన్నుముస్తాబు చేస్తూ నా ఫ్రెండ్సంతా ఆట పట్టిస్తున్నారు. కావ్య నన్ను మౌనంగా చూస్తోంది. బహుశా ఆమె నన్నో దోషిలా భావిస్తుందేమో?

కానీ తనకి నా తత్వం సరిగా తెల్సినట్టు లేదు. నేను తెలిసి ఎవరికీ ద్రోహం తలపెట్టను. నాకు ద్రోహం చేసిన మనిషినీ ఊరికే వదిలేయను.

మరి నన్నూ నా చెల్లెల్నీ ఇంత మెంటల్ టార్చర్‌కి గురిచేసిన వైభవ్‌ని ఊరికే వదిలేస్తానా?

మల్లెల ఘుమఘుమలు, అగరొత్తుల వాసన్లు గుప్పున వచ్చి నా ముక్కు పుటాలను తాకాయి. నన్ను గదిలో తోసి వాళ్లు బయట గడి పెడ్తున్న శబ్దం.

"రా నవ్యా!" బావ నా చేయి పట్టుకున్నాడు.

నాకు వంటిమీద తేళ్లూ జెర్రులూ పాకినట్లయింది.

ఎంత వద్దనుకున్నా వణుకు ప్రారంభమయింది. గభాల్న మంచం మీద కూర్చున్నాను.

ఇవాళ ఎంతందంగా ఉన్నావో తెల్సా?" వెధవ కామెంటొకటి విసిరాడు.

నా భుజాల చుట్టూ చేయి వేసి "నవ్యా! ఈ రోజెంత మంచిది. నా కల నిజమయింది. నీవు నా భార్యవయ్యావు. ఇకమంచి నీకు నేను నాకు నువ్వు. మనమధ్య దాపరికాలు వద్దు. రహస్యాలు అసలేవద్దు. పెళ్లికి పునాది నమ్మకం. నీమీద నాకు నామీద నీకు నమ్మకముంటే చాలు. ఈ ప్రపంచం

## దొడ్డుబియ్యం

"అదేంటి పాపాయమ్మా... ఎప్పుడూ మా కొట్లో సన్నబియ్యం కొనుగోలు చేసేదాని... ఈసారి మాత్రం దొడ్డుబియ్యం కావాలంటున్నావేమిటి?"

"ఏముందీ లేదు. కొత్తగాయా. ఎల్లుండి మా ఇంటికి మా అల్లుడుగారు వినబోతున్నారు... అందుకని!"

— ప్రియా[illegible]



ఏమైనా కానీ'' చాలా ఎమోషనల్‌గా చెప్తున్నాడు.

నాకుగనక అతని అసలు స్వరూపం తెలీకుండా వుండివుంటే ఆ అందమైన మాటల వలయంలో అతి సులభంగా చిక్కుకుపోయుండేదాన్ని.

నమ్మకమట నమ్మకం! వెధవ డైలాగులో కటి.

ఇప్పుడు నేను కావ్య విషయమడిగితే? బుకాయిస్తాడేమో.

''ఏవండీ...'' అన్నాను.

''ఈ అండి ఏంటి కొత్తగా?'' నవ్వాడు.

నేనూ నవ్వాను.

''సరే వైభవ్'' అన్నాను.

''ఊహూ విభూ అవాలి'' అతని కళ్లలో మెరుపుని ఏమంటారో మరి.

''విభూ నీకో విషయం చెప్పాలి'' సీరియస్‌గా అన్నాను.

''చెప్పు'' క్యూరియస్‌గా చూస్తోన్నాడు.

కొంచెంసేపు మౌనంగా వుండి అతని క్యూరియాసిటీని పెంచాను. ఆ తరువాత గట్టిగా ఊపిరి పీల్చుకుని, మెల్లిగా, అతి మెల్లగా ఒక్కొక్క మాటే వత్తి పలికాను.

''విభూ ఐయామ్ నాట్ ఏ వర్జిన్'' అని.

ఆ మాట విన్న క్షణంలో అతని మొహంలో కదలాడిన భావాన్నిఎలా వర్ణించనూ?

స్టుపిఫాయిడ్!

వెర్రి మొహమేశాడు. ఆ తరువాత మెల్లగా నేను చెప్పింది జీర్ణమయింది కాబోలు.

''అంటే?'' ఒక్క మాటే పెగిలింది.

''అంటే ఐ వజ్ రేప్డ్!'' తలొంచుకుని చెప్పాను.

''వ్వాట్?'' అతను షాక్‌లోకి పోయాడు. ఏమనాలో తోచనట్టు వుండిపోయాడు చాలాసేపు.

''ఎప్పుడు? ఎలా?'' మాటలకోసం తడుముకుంటున్నాడు.

''నా పదిహేవో ఏట'' చెప్పలేక చెప్తున్నట్టు చెప్పాను.

''మైగాడ్!'' అతను గుటక మింగాడు.

''మా ప్రిన్సిపాల్ కొడుకు'' అమెరికాలో సెటిలైన ప్రిన్సిపాల్ కొడుకు పేరు చెప్పాను.

రెండ్రోజుల్నించీ స్ట్రెస్ చేస్తున్న టెన్షన్‌తోనో, మరి అబద్ధం చెప్తున్నానన్న గిల్టీ కాన్షస్‌తోనో నాకు ఏడుపు ముంచుకొచ్చింది. భోరున ఏడ్చాను. వెక్కి వెక్కి ఏడ్చాను. అసలు నేను చెప్పింది అతను నమ్మాడో లేదో చూడ్డంలేదు. ఒవేళ నమ్మినా అతని రియాక్షన్ ఏంటో చూడ్డంలేదు. నా మనసులోంచి ఏదో బరువు దిగినట్లయింది. నా మటుకు నేను ఏడ్చీ ఏడ్చీ ఎప్పుడో పడుకున్నాను.

తెలవారుతుండగా మెలకువొచ్చింది.

వైభవ్ బాల్కనీలో కూచుని వున్నాడు. రాత్రంతా అక్కడే గడిపినట్టున్నాడు.

తనదాకా వస్తేగానీ తెలీదు!

నాకు తెల్సి వైభవ్ చాలా పొజెసివ్. నావైపు ఎవరైనా చూస్తేచాలు మొత్తుకునేవాడు.

నాకు ఆనందంగా వుంది. అతను నన్నెంత మెంటల్ టార్చర్‌కి గురిచేశాడో నేనతన్ని దాదాపుగా అంతే బాధపెట్టాను.

టిట్ ఫర్ టాట్!

కుక్కకాటుకి చెప్పుదెబ్బ!

ఉన్నట్టుండి అతను వెనక్కి తిరిగాడు. ఒక్క రాత్రిలో అతన్లో వచ్చిన మార్పుకి నేనాశ్చర్యపోయాను.

ఒక్క రాత్రిలో మొహమంతా పీక్కుపోయి కళావిహీనంగా తయారయింది.

మాసిన గడ్డం, రేగిన జుట్టు...

ఆహా! నా కంటికింపుగా అన్పించింది.

అతను లేచి నావద్దకొచ్చాడు.

"నవ్యా! జరిగింది మర్చిపో! ఫర్‌గెటిట్. వి విల్ మేక్ ఎ ఫ్రెష్ స్టార్ట్" ఇంకా ఏదేదో చెప్తున్నాడు.

నేనేమీ వినట్లేదు.

అతని మొహమే చూస్తున్నాను. బహుశా తనుచేసిన వెధవపనికి ప్రతిఫలంగా ఇలాంటి భార్య దొరికిందని రాజీ పడినట్టున్నాడు.


వెల్! నేనూ రాజీపడగల్ను!

పెళ్లయిన మొదటి పండక్కని ఇంటికొచ్చాను. ఈ మూణ్నెల్లలోనూ చెప్పుకోదగ్గ విశేషమేమీ లేదు. మా కాపురం సజావుగానే సాగుతోంది. అన్నట్టుగానే అతను మళ్లీ మామూలుగానే ప్రవర్తిస్తోన్నాడు. ఇంకా చెప్పాలంటే తెగ ప్రేమ ఒలకబోసేస్తున్నాడు. నేను మాత్రం ఇంకా వైభవ్‌ని క్షమించలేకపోయాను.

నేను ప్రెగ్నెంట్ అని తెల్సి అమ్మ చాలా సంతోషపడింది. ఏవేవో హడావిడిగా చేస్తోంది. నేను మెల్లిగా పై గదిలోకి వచ్చాను. పెళ్లికి ముందు నేను, కావ్యా షేర్ చేసుకున్న గది. ఈ గదిలో ఎన్నెన్ని జ్ఞాపకాలో! చిన్నప్పటి గిల్లికజ్జాలు, టీన్స్‌లోని కబుర్లూ!

ఆ రోజులు తిరిగొస్తే ఎంత బావుండు!

## వరదల అలారం



"మానవ జీవితానికి ప్రమాదాలు పెరిగిన కొలదీ తరుణోపాయాలు పెరుగుతూనే వున్నాయి. ఈ యంత్రం బ్యాటరీతో నడుస్తుంది. ఇది ఏ ప్రదేశంలోనైనా పనిచేస్తుంది. దీన్ని బుల్లిగోడమీద అమర్చవచ్చు. ఒక చుక్క నీరుచేరితే చాలు అది గొంతెత్తి అరుస్తుంది. ఈ అరుపును ఆపకపోతే 24 గంటలూ అరుస్తుంది.

— శ్రీశారద

ఆలోచిస్తూ పరధ్యానంగా టేబిల్‌పైనే బుక్స్ సర్దుతున్నాను.

ఒక చిన్న డైరీ జారిపడింది. అది కావ్యది. దానికి డైరీ రాసుకునే అలవాటుంది.

ఎత్తి పెట్టేద్దామని వంగాను. గాలికి రెపరెపమంటోన్న పేజీలో నా పేరు కన్పించింది. ఉత్సుకత కొద్దీ చదివాను. చదివి తల పట్టుకుని అక్కడే కూలబడ్డాను. నా వంట్లో ఎక్కడా శక్తి లేకుండా పోయింది. మెదడు స్తబ్దుగా అయిపోయింది.

ఇంతలో తలుపు తోసుకుని కావ్యొచ్చింది. నన్ను చూసి చిర్నవ్వుతో విచ్చుకున్న ఆమె పెదాలు నా చేతిలోని డైరీ చూడగా ముడుచుకుపోయాయి.

"నా డైరీ నువ్వెందుకు తీశావు?" కఠినంగా అడిగింది. దూకుడుగా లాక్కోబోయింది. నేనివ్వలేదు.

"కావ్యా! ఇందులో ఇలా రాశావేంటి?" నా గొంతు వణుకుతూ వున్నట్టు నాకు తెలుస్తోంది.

"ముందా డైరీ నాకివ్వు" కావ్య మొహం ఎర్రగా వుంది.

"ఇందులో రాసింది నిజమా?" రెట్టించాను.

తను సూటిగా జవాబు ఇవ్వకపోయేసరికి నాకు పిచ్చి కోపం వచ్చింది. చెళ్లున ఒకటిచ్చాను. ఆ విసురుకు కావ్య వెళ్లి మంచంమీద పడింది. పడిన వెంటనే సంబాళించుకుని చెంప నిమురుతూ కావ్య నావైపు అసహ్యంగా చూసింది.

"అవున్నిజమే" అంది. ఆమె కళ్లు క్రూరంగా ఏదోలా వున్నాయి.

"ఎందుకు?" నా గొంతు అతికష్టంగా పెగిలింది.

"నాకెందుకిలా అబద్ధం చెప్పావ్?"

"ఎందుకంటే ఐ లవ్ వైభవ్. అసలు నీకంటె నేనెంత అందంగా వుంటాను. నాలాంటి దానికి దక్కాల్సినవాడు, అంత అందగాడు నీకెందుకు దక్కాలి? నువ్వేం బావుంటావ్? యు డోంట్ డిజర్వ్ హిమ్. అయినా బావ నీ వెంటే పడ్డాడు. అందుకే అబద్ధం చెప్పాను. బావ నన్ను రేప్‌చేశాడని కట్టుకథలు అల్లాను. అలా చెప్తే నువ్వు బావతో నా పెళ్లి జరిపిస్తావని అనుకున్నాను గానీ నువ్వేమో బావని చేసుకుని హాయిగా వున్నావ్" కావ్య గొంతులో ఈర్ష్య ఉట్టిపడుతోంది.

నా బుర్ర తిరిగిపోయింది.

నేను హాయిగా వున్నానా?

నా భర్తకి లేనిపోనివి కల్పించి చెప్పుకుని నా బతుకుని నేనే నాశనం చేస్కొని నేను...

హాయిగా వున్నానా?

తను అందగత్తెనన్న అహంతో, నా మీద అసూయతో నా చెల్లెలు చెప్పిన అబద్ధాలను నమ్ముకుని నా కాళ్లను నేనే నరుక్కొని... నేను...

హాయిగా వున్నానా?

నేను చెప్పింది నిజమని నమ్మికూడా వైభవ్ నన్నెంత ప్రేమగా చూస్కొంటున్నాడూ!

భగవంతుడా! నేను చెప్పింది అబద్ధమని నా భర్తని ఎలా నమ్మించనూ? ఒక మంచి మనిషిపై నిందలు మోపిన చెల్లెల్ని ఎలా

శిక్షించనూ? సున్నితమైన నా భర్త హృదయ మొదటికేవచ్చింది. ఐయాన్ః బాక్టు
ంలో నేనః రేపిన మంటనెలా ఆర్పను? పేృ్వర్ వన్!
అటుతిరిగి, ఇటుతిరిగి నా కథ మళ్లీ వేనేం చేయనూ?!!!

